మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 6 ఏప్రిల్ 2024 పేజీలు 8

- రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తావ్ రేవంత్?
- నారాయణపేట రైతు దీక్షలో రేవంత్‌కు డీకే అరుణ ప్రశ్నల వర్షం
- రైతులకు రైతుబంధు ముంచిన ద్రోహివి రైతు రుణమాఫీ, పెన్షన్ల పెంపు సంగతి ఏమైంది
- ప్రతి ఆడపిల్లకు 2500 ఇస్తా అన్నావు ఏమైంది రేవంత్ ?
- దమ్మంటే వాటికి సమాధానం ఇవ్వు



# నీ ఆరు గ్యారంటీల సంగతి చెప్పు

**నారాయణపేటటౌన్ మేజర్ న్యూస్:** మహబూ బ్‌నగర్ బీజేపీ ఎంపి అభ్యర్థి డీకే అరుణ బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీజేపీ రైతు దీక్షలో పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ ఇచ్చిన రైతు ఋణమాఫీ, రైతుబంధు, రైతుకూలీలకు 12000 ఏమయ్యాయి అని ప్రశ్నించారు వాటిని. ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఫైర్ అయ్యారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపు నిచ్చారు కాంగ్రెస్ పార్టీ రైతుల ద్రోహి పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు రైతులకు ఇచ్చిన రుణమాఫీ ఏమైంది..? ఋణమాఫీ ఏమైంది అంతేకాకుండా రైతు బందు 4 ఎకరాలకు పరిమితం చేశావు. మిస్టర్ రేవంత్ సమాధానం చెప్పు తెలంగాణ రైతంగానికి బోనస్ ఇస్తామన్నవ్.. పంట నష్టపోతే 25000 పరిహారం ఇస్తామన్నవ్.. ఇవ్వన్నీ ఏమయ్యాయి అని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు గత ప్రభుత్వం 6 లక్షలు కోట్ల అప్పులు చేసిందని తెలుసు.. తెలిసిన తర్వాత ఏ ధైర్యం తో ఈ హామీలు ఇచ్చారు..? మీరు చేసింది మోసమా కదా..? ఎందుకు రైతులకు రైతుబందు ఇవ్వలేదు.. రుణమాఫీ ఎందుకివ్వలేదని ప్రశ్నిస్తా ఉన్న ధరని గురించి చర్యలు తీసుకోలేదు మి పార్టీలో కాంట్రాక్టులకు పాత బకాయిలు చెల్లించేందుకు డబ్బులు ఉన్నాయి.. కానీ.. రైతులకు రైతు బందు ఇవ్వడానికి డబ్బులు లేవా..? %దీతీం% బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది ఓట్ల కోసమే కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాట ప్రకారం



2లో

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా




- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన కార్యక్రమానికి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సమయంలో గ్రామీణ వైద్యులు ఊపిరి నింపింద్రు కానీ, నాడు అధికారంలోకి వచ్చిన కేసిఆర్ పది సంవత్సరాల పాటు చేసిన మోసానికి బలి అయ్యామని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మీకున్న సంబంధాలు చాలా గొప్పవని, మన బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచి పనిచేయాలని, తరతరాలుగా మనకు ఉన్న సమస్యలు పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి విజయానికి కృషి చేయాలని ఆయన గ్రామీణ వైద్యులను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో మీకు ఉన్న సంబంధాలు చాలా బలమైనవి అని, కనీసం ప్రతి గ్రామీణ వైద్యుడు 30 కుటుంబాలను ప్రభావితం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన నిధులు వస్తాయని, కేసిఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు సిద్దిపేట అభివృద్ధి కి లక్ష కోట్లు రూపాయలు కేటాయించారు అని ఆయన గుర్తు చేశారు. అందుకే మన ప్రాంతపు అభివృద్ధి కి కూడా కావాల్సిన నిధులను మంజూరు చేయడానికి మన మహబూబ్ నగర్ జిల్లా ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారు కాబట్టి, మనం మన మహబూబ్ నగర్ ఎంపిగా వంశీచంద్ రెడ్డిని గెలిపించి రేవంత్ రెడ్డి కి బహుమతి గా ఇవ్వడమే మన సమస్యలు పరిష్కారం దొరుకుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ వైద్యుల భవనం కోసం ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత 10 లక్షలు మంజూరు

మిగతా 2లో

# అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ బిఎమ్ సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బిఎమ్ సంతోష్ సూచించారు. అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలో ఆయా గ్రామాల మహిళా ఐక్య సంఘం(విఓ) అధ్యక్షురాలు, పాటశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి తరగతి నుండి ముగ్గురు తల్లులతో (మహిళా సంఘం సభ్యులు) కమిటీలను ఏర్పాటు చేయాలని, ఇకపై పాటశాలల్లో జరిగే సివిల్ వర్క్స్ పనులు కమిటీ తీర్మానం తోనే కొనసాగుతాయని తెలియజేశారు. ఆప్ కమిటీలే పాఠశాల నిర్వహణను పర్యవేక్షిస్తాయన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మరుగుదొడ్లు, త్రాగు నీరు, విద్యుత్తు, తాత్కాలిక మరమ్మత్తులకు తగు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ఆరంభం నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులను పూర్తిచేయాలన్నారు. ఆ దిశగా అందుకు అవసరమైన ఎస్టిమేట్ లను తక్షణమే అందించాలని పంచాయత్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఆప్ కమిటీలు సేవాభావంతో పని చేసి ఆయా గ్రామల్లోని పాఠశాలల్లో విద్యా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డిఆర్డిఓ నర్సింగ్ రావు, పంచాయతీరాజ్ ఈఈ విజయకుమార్, జిల్లా విద్యా శాఖ అధికారిని ఇందిరా, జిల్లా సెక్టోరల్ అధికారి హంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానికుడిని గెలుపించుకుందాం - వలస వాదిని తరిమి కొడదాం

- బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో స్థానికుడైన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకుని వలసవాదిని తరిమికొడదామని, పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. పట్టణంలో అచ్చంపేట నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం పట్టణంలోని బికె ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పార్టీ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ గుండె ధైర్యానికి తోడుగా కదిలిన గులాబీ సైనికులు రానున్న రోజుల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి స్థానికుడు అయిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ వంద రోజులు పూర్తి అయిన రుణమాఫీ చేయలేదని,

మిగతా 2లో

# గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రాం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** అంటరానితనం నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం పాటుబడిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రాం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఆయన జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40ఏళ్ల పాటు పార్లమెంటులో వివిధ మంత్రి పదవులు నిర్వహించి, ఉప ప్రధానిగా వ్యవహరించిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రాం అని ఆయన పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుబడిన మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరం సమాజ సమానత్వం కోసం పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీసర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## నీ ఆరు గ్యారంటీల సంగతి చెప్పు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడి సాయం ఇస్తోంది, ఎరువుల పై సబ్సిడీ ఇస్తోంది కాంగ్రెస్ సాగు, తాగు నీటీ ఇబ్బందులు తెలియడం లేదు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటకలో ఉన్నది మి ప్రభుత్వమే కదా..? ప్రాజెక్టలలోకి నీళ్లు తెప్పించి రైతులు వేసిన పంటలకు నీళ్ళివ్వాలి. దేశంలో కోమోదీ నిరంతరం పోరడుతున్న వ్యక్తి మోదీ భూసారా పరీక్షలు చేస్తున్నాం, ఎరువులు ఛల్లేందుకు డ్రోన్స్ ఇస్తున్నాం నీరంతరం రైతుల కోసం ఆలోచిస్తున్న నాయకుడు మోదీ రైతుల గురించి అలోచించి వారు పండించిన పంటలకు గిట్టుబాటు దర అందిస్తున్నాం.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నట్లు తెలిపారు. వైద్య అధికారులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేవిధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ని కోరుతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, , తిరుపతి, గ్రామీణ వైద్య సేవకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు శ్రవన్ కుమార్, సురేందర్ , నర్సింగ్ రావు, సిద్దేశ్వర్, శివ రాజప్ప, భూషణ్, శేఖర్, గౌస్, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుడిని గెలుపించుకుందాం - వలస వాదిని తరిమి కొడదాం

(మొదటి పేజీ తరువాయి)

ఇది పేదల కాంగ్రెస్ పార్టీ కాదని, రైతులను మోసం చేసే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం పొంది ప్రజలకు అన్యాయమే చేస్తుంది తప్ప న్యాయం చేయడం లేదన్నారు. అనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టి బనాయిస్తే విషయం తెలిసిన మరుక్షణమే పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగుతామని. నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మీ అందరి అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించాలని డాక్టర్ గువ్వల బాలరాజు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు రంగినేని అభిలాష్ రావు , మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఒలంపియాడ్‌లో విద్యార్థి ప్రతిభ - అవార్డు పంపిణీ చేసిన రచయిత చంద్రబోస్




**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ప్రపుణ్య 2023-2024 విద్యా సంవత్సరానికి నిర్వహించిన సివి రామన్ రాష్ట్ర ఒలంపియాడ్‌ల్లో అత్యంత ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి మొదటిర్యాంకును సాధించి గురువారం రాత్రి హైదరాబాద్ పంజాగుట్టలోని శ్రీ సత్య సాయి నిలయంలో ప్రముఖ పాటల రచయిత చంద్రబోస్ చేతుల మీదుగా సివి రామన్ ఒలంపియాడ్ ప్రతిభ అవార్డును అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సురేందర్ రావు శుక్రవారం తెలిపారు. ప్రతిభ అవార్డును అందుకున్న విద్యార్థి ప్రపుణ్యను పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌రావు, డైరెక్టర్ బాలమణి బచ్చన్న, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, మండల ప్రజలు అభినందించారు.

## ఉద్యమకారుడు మహబూబ్ అలీ కాంగ్రెస్‌లో చేరిక



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్లు రవి మరియు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓ బెదుళ్ళ కోత్వాల్ సమక్షంలో, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారుడు అలుపెరుగని పోరాట యోధుడు మహబూబ్ అలీ మాజీ కోఆప్షన్ మెంబర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక, మల్దకల్ మండలం కుర్తిరవల్ చెర్వు గ్రామములో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి కుర్వ భగవంత్ సమక్షంలో, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి సరిత తిరుపతయ్య సమక్షంలో, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మల్దకల్ మండలం మాజీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ అలి. ఉద్యమ యువ నాయకులు కర్ణాకర్.టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జలన్న, ఎం టి రాముడు. కర్వ కిష్టప్ప. చిన్న కిష్టప్ప. ఎర్ర కిష్టప్ప. తదితలు చేరడం జరిగింది.

# కాంగ్రెస్ నాయకులను అడ్డుకుందాం

### -ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చళ్ళ వినోద్ మాదిగ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని 85 లక్షల మంది మాదిగ సామాజిక వర్గాన్ని చిన్న చూపు చూస్తూ ఒక్క పార్లమెంట్ సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం ఊర్లలోకి వస్తే తరిమి కొడదామని ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చళ్ళ వినోద్ మాదిగ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలలో మాదిగల తరపున పోటీ చేయాడానికి మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లకు వ్యతిరేకంగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చళ్ళ వినోద్ మాదిగ ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు దిశగా మాదిగల ఓట్లు వేయించుకొని చివరికి గెలిచిన తర్వాత ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులైన మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఊరికి ఒక్కరు కూడా లేని, నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీని తిట్టిన బైండ్ల కులస్తుని కుమార్తెకు,ఎన్నడూ ఓట్లు వేయని కుటుంబానికి వరంగల్ టికెట్ కేటాయించడం శోచనియమని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను అడుగడుగునా అడ్డుకొని ఓటే ఆయుధంగా వినియోగించుకొని తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంద కృష్ణ మాదిగ ఏ..నిరసన కార్యక్రమం చేపట్టమన్న నియోజకవర్గంలోని మాదిగలమంతా సిద్ధమని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు డి .కృష్ణయ్య మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ నాయకులు పోలె బాలయ్య మాదిగ. వెంకటస్వామి మాదిగ, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ టైగర్ జంగయ్య మాదిగ . సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజు మాదిగ, కరాటే శ్రీను మాదిగ, కావలి సత్యం మాదిగ, గంగాపూర్ బీమ్ రాజు, విజయ్, రవీందర్, సాయిలు, రాజు, జిల్లా కార్యదర్శి శివ మాదిగ, యాదయ్య, రామస్వామి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలి

### - రైతు సత్యగ్రహ దీక్షలో బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీని తక్షణమే అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు రైతు సత్యగ్రహ దీక్షలో భాగంగా బిజెపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగం సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కరువు అని, యాసంగిలో పంటలు వేసి ఎండిపోయిన రైతుల సమస్యలపై సర్వే చేపట్టి వారికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసాతో ప్రతి రైతుకు రూ.15వేలు ఇవ్వాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు ఇవ్వాలని ఆయన కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు రెండు లక్షల రుణమాఫీని తక్షణమే చేయాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు అరవింద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది శిక్షణకు ఏర్పాట్లు పూర్తి -మొదటి శిక్షణలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లాలోని మూడు నియోజక వర్గాల పోలింగ్ సిబ్బందికి ఈ నెల 6 నుండి 8 వరకు నిర్వహించబోయే మొదటి శిక్షణా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఆదేశానుసారం శుక్రవారం నాడు శిక్షణా కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని చల్లని నీరు, ఫ్యాన్లు, దృశ్యశ్రవణ పరికరాలు, డ్యుయల్ డెస్కులు, ఫారం-12 కొరకు ప్రత్యేక కౌంటర్ తదితర వసతులను పరిశీలించారు. శిక్షణా కార్యక్రమం వివరాలు తెలియజేస్తూ... ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు మూడు కళాశాలల్లో శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో 2087 మందికి, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1376 మందికి, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 1344 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడతలుగా శిక్షణ ఇవ్వనున్నారు. 6,7 తేదీల్లో పీ.ఓ, ఏపీఓలకు, 8 వ తేదీన ఓపీఓలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు, 2355 మంది ఓపీఓ లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణకు గాను 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎన్నికల శిక్షణకు వచ్చే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన ఫారం-12 దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తుతో పాటు నియామకం ఆర్డర్ కాపీ మరియు ఎపిక్ కార్డు జతపర్చాలని సూచించారు.

## చిన్నారులను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచండి : అడ్వకేట్ ఎన్ నిరంజన్



**మాగనూరు మేజర్ న్యూస్ :** చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను మొబైల్ ఫోన్లకు అలవాటు పడకుండా దూరంగా ఉండే విధంగా చూసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులను ఎల్ నిరంజన్ అడ్వకేట్ కోరారు. గురువారం రాత్రి మాగనూరు మండల కేంద్రంలోని మార్గదర్శి విద్యాలయము లో ఏర్పాటుచేసిన 31 వార్షికోత్సవ వేడుకలకు ఎల్ నిరంజన్ అడ్వకేట్ ముఖ్యవక్తగా హాజరై మాట్లాడుతూ సమాజంలో కంప్యూటర్ యుగం ,అధునాతన విద్య అందిస్తున్న తరుణంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపిన తర్వాత పాఠశాలలోని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాల గురించి హోంవర్క్ గురించి తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా అడగాలన్నారు. ఉపాధ్యాయులది ఎంత బాధ్యతతో అంతకన ఏ క్కువ తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. విద్యార్థులను చిన్నతనము నుంచే క్రమశిక్షణగా పోషించే బాధ్యత తల్లిదండ్రులదని వారన్నారు. తల్లిదండ్రులు ఉద్యోగాల పనులపై వెళ్లి తమ పిల్లల చదువుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. మా యొక్క పిల్లలను కార్పోరేట్ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నాం మా పిల్లలు మంచిగా చదువు తున్నారని అనుకుంటున్నారే తప్ప వారిని ఏనాడూ కూడా ఎలా చదువుతున్నావని అడగటం చాలా మందిలో లేదన్నారు. తప్పకుండా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల గురించి ప్రతిరోజు పరివేక్షణ ఉండాలన్నారు. దానం ,ధర్మం జాతి సమైక్యత కలిగి ఉన్న నాడే విద్యార్థులు విద్యార్థుల్లో ప్రేమ గుణం పెరిగి మంచి విద్యావంతుడు అవుతాడని వారన్నారు. అనంతరం చిన్నారుల సాంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి నరసింహులు, ఎంపీపీ శ్యామలమ్మ, జెడ్పిటిసి వెంకటయ్య, ఉప సర్పంచ్ సుధ ఆంజనేయులు మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్, నరసింహారెడ్డి ,మధుసూదన్ రెడ్డి ఎస్ రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్రెడ్డి పాఠశాల మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహల్లాద రెడ్డి, విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల వారికి ఓఆర్ఎస్ పంపిణీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులు భీమ్ నగర్ ఏరియా నందు మహారాష్ట్ర మరియు సాంగ్లీ వివిధ ప్రాంతాల నుండి బతుకుదెరువు కొరకు వచ్చిన సంచార జాతులు వారికి. ఎండల గురించి తెలియజేస్తూ తరచూ నీటిని తాగాలని ఎండకు ఉండరాదని డిహైడ్రేషన్ వచ్చినచో లీటర్ నీటిలో ఓఆర్ఎస్ ప్యాకెట్ నందు ఐదు స్పూన్ల ఓఆర్ఎస్ కలుపుకొని త్రాగాలని చిన్న పిల్లలను ఎండలకు తిప్పరాదని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తినచో ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సూచించారు. ఇట్టి ఓఆర్ఎస్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులు సి హెచ్ ఓ రామకృష్ణ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్ , మక్సుద్, సీసీ వెంకటేష్ లెక్చరర్ కొండన్న విజయవంతం చేశారు.

## వరి పంటల నీటి ఎద్దడిపై అవగాహన

### - వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు





**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చింతరేవుల క్లస్టర్ పెద్దపాడు గ్రామంలో ఏఈఓ స్వరూప ఉప్పేరు గ్రామంలో ఏఈఓ ఆంజనేయులు వరి పంటలను పరిశీలించారు.. ఇందులో భాగంగా వరి పండించే రైతులతో నీటి ఎద్దడి గురించి చర్చించి, ప్రసుతం వరి గింజ గట్టిపడే దశలో ఉందని,పెద్దపాడు, ఉప్పేరు గ్రామ శివార్లలో వరి పంటలను బోర్ల సహకారంతో పండిస్తున్నారని బోర్లలో నీళ్ల తక్కువగా వస్తున్నాయని ప్రస్తుతం వరి చివరి దశలో ఉందని కనుక ఇంకా రెండు, మూడు వారాల నీటి తడుపు సరిపోతుందని ఏఈఓ లు స్వరూప, ఆంజనేయులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బొలెరో బోల్తా.. ఇద్దరు మృతి.. పలువురికి గాయాలు!



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల, అయిజ మండలం, ఉత్త నూరు గ్రామ సమీపంలో 20 మందితో వెళ్తున్న బొలెరో వాహనం సాంకేతిక లోపంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలుకాగా చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. కర్ణాటక రాష్ట్రం ఇడుపునూరు, మీర్జాపూర్ గ్రామాల నుంచి బంధువులతో కలిసి కర్నూలు జిల్లాలోని మద్దిలేటి స్వామి ఆలయ దర్శనార్థం వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది.. మృతులు కర్ణాటక లోని మీర్జాపురం ఉప్పరి నాగప్ప (45), జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండలం, చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన మనోజ్ (9)గా గుర్తించారు. గాయాలైన క్షతగాత్రులను అయిజలోని దవాఖానలో చికిత్స అందించారు. ఈ ఘటనపైఅయిజఎస్సైవిజయ్‌భాస్కర్‌కేసునమోదుచేసుకునిదర్యాప్తు జరుపుతున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య

### - గతంలో రెండు మహిళ హత్యలు జరిగిన ఇంత వరకు గుర్తించని జిల్లా పోలీస్ యంత్రాంగం



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఆసుపత్రి వెనుక ఉన్న గొర్రెల వధశాలా దగ్గర గుర్తు తెలియని వ్యక్తిని దారుణ హత్య చేశారు. మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అయితే శరీర భాగం కాలిపోయి ఉండడంతో పాటు పోలీసులు గుర్తించిన వ్యక్తి తలపై బలమైన గాయం ఉన్నట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. సంఘటన స్థలాన్ని డిఎస్పీ లింగయ్య పరిశీలించారు. కాలిపోయి ఉన్న శరీరం మగ వ్యక్తిగా గుర్తించారు. శరీరంపై ఎర్రటి మొలతాడు గుర్తించి హిందూ వ్యక్తిగా నిర్ధారణకు వచ్చారు. డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం బృందం ఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన వ్యకి మృతదేహం ఎవరైనా గుర్తు పట్టిన వారు పోలీసులకు వివరాలు తెలియజేయాలని కొరారు.

# పెండింగ్‌లో ఉన్న రూ.7 వేల 800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### - సంక్షేమ రంగానికి సంబంధించిన మెస్ బిల్లులు, డైట్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి, టోకెన్లు ఇచ్చిన వాటికైన బిల్లులను తక్షణమే ఇవ్వాలి

### - ఎస్ఎఫ్ఐ.జాతీయ నాయకురాలు మమత



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ.750 కోట్లు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చినా ఇంకా డబ్బులెందుకు ఇవ్వలేదు అని అలాగే వసతి గృహాలకు కేటాయించిన మిస్ బిల్లుల బడ్జెట్ను కూడా ఈ కుబేర్ నుండి కూడా విడుదల చేయలేదని వాటిని తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర జాతీయ నాయకురాలు మమత అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్.ఎఫ్ ఐ 41వ జిల్లా మహాసభ తెలంగాణ చౌరస్తా రెడ్ క్రాస్ బిల్డింగ్ దగర అమరవీరుల జెండా ఎగరవేసి మహానీయుల చిత్రపటాలకు పూలమాలు వేసి సభ ప్రారంభించామని ఎస్ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా ఎస్ ఎఫ్.ఐ జాతీయ నాయకురాలు మమత. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపాధ్యక్షుడు ఎ. రాములు హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలోని వసతి గృహాలకు బడ్జెట్ రాక, అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక ,డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారిందనీ,దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్ మెంట్ట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే అని,బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజురీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదన్నారు. డైట్ బిల్స్ ఇవ్వలేదు, నాటి ప్రభుత్వ నిర్వాకంవల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, వసతి గృహ టెండర్ దారులు,ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారనీ,గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫలితంగా అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయనీ అన్నారు. గత ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల్లో దాదాపు రూ.750 కోట్లు డిగ్రీ, పీజీ కళాశాలలకు మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామని పేర్కొంటూ టోకెన్లు జారీ చేసింది. అలాగే మెస్ బిల్స్ కూడా విడుదలకు కూడా టోకెన్స్ ఇచ్చారాని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, కానీ నేటి వరకు నయా పైసా చెల్లించలేదు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని అనేక రూపల్లో తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు. విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొస్తామని, ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా చెల్లించడంతోపాటు మరింత మెరుగ్గా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులైనా ఫీజు రీయంబర్స్ మెంట్, మెస్ బిల్లుల నిధులకు సంబంధించి నయాపైసా చెల్లించలేదనీ అన్నారు. జిల్లా అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షుడు ఈశ్వర్ ,రాధిక నాయకులు నందు, సాయి ,రాము, సరిత ,ప్రసన్న ,శ్రీనాథ్ ,పాలమూరు యూనివర్సిటీ నాయకులు మహేష్ ,దేవా, వివిధ మండల కేంద్రాల నుండి 80 మంది నాయకులు పాల్గొన్నారు.

## కొల్లూరు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కొల్లూరు ప్రాథమిక పాఠశాలలో గురువారం రాత్రి వార్షికోత్సవ సంబరాలు ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి నవాబుపేట ఎంఈఓ రాజు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నవాబుపేట ఎంఈఓ రాజు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వము గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తల్లిదండ్రు లు ప్రైవేటు పాఠశాలల మోజులో పడి తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించి ఫీజులు కట్టలేక అప్పుల పాలవుతున్నారని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వము సుందరంగా ఉన్న భవనాలు, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకములు, మధ్యాహ్న భోజనము ఉచితంగా అందిస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో నిర్బంధ విద్య అందిస్తున్నారని, అలా చేస్తే విద్యార్థులు మానసికంగా కృంగుతారని, ప్రభుత్వ పాఠశాలలో ఆటపాటలతో విద్యను అందిస్తారని అన్నారు. వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారని, మంచి నైపుణ్యం గల విద్యార్థులు ఉన్నారని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామ ప్రముఖులకు శాలువాలు మేమేంటో లతో ఘనంగా సన్మానించారు.గ్రామ ప్రముఖులకు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచికంటి సౌజన్య రఘు గుప్త,ఎంపీటీసీ తులసి రామ్ నాయక్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విస్లావత్ చందర్ నాయక్,వాసు యాదవ్,మాజీ ఉపసర్పంచ్ వడ్ల నరసింహ చారి,పాఠశాల చైర్మన్ షాబాద్ నర్సింలు, గ్రామ పెద్దలు లక్ష్మీనరసింహరాజు, కంకంటి కృష్ణయ్య,గోపాల్ గౌడ్, చంద్రమోహన్, సర్వని నర్సింలు, కోఆప్షన్ సభ్యులు శ్రీశైలం యాదవ్,ఉపాధ్యాయురాళ్లు లావణ్య, హారిక, సునీత, సరిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సదాశివుడు,సరోజ, నర్సింలు,శ్రీ గౌరీ, నరేందర్ చంద్రశేఖర్, కిషన్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలి



**గద్వాల మేజర్ న్యూస్ :** రాబోయే లోక్ సభ ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును ఏలాంటి ప్రలోబాలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేందుకు, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లడం జరుగుతుందని ఐటీబీపీ బలగాల డి.ఐ.జి సురేందర్ కత్రి , జిల్లా ఎస్పీ రితిరాజ్, అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం లోని ఎస్పీ ఛాంబర్ నందు జిల్లా లో రాబోయే లోక్ సభ ఎన్నికలను జిల్లా పోలీస్ అధికారులు, ఐటీబీపీ ఫోర్స్ అదికారులు సమన్వయం చేసుకుంటూ ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా లో సమస్యాత్మక గ్రామాలలో ఎన్నికల సందర్భంగ అనుసరించాల్సిన విధివిధానాలు, రాష్ట్రాల సరిహద్దు చెక్ పోస్టుల వద్ద నగదు, మద్యం రవాణ నియంత్రణకు తీసుకుంటున్న చర్యల పై సమీక్షించారు. మరియు జిల్లా లో కొనసాగుతున్న కేంద్ర బలగాల కవాతు, వాహనాలు తనిఖీలు,ఇంక జిల్లాకు వచ్చే కేంద్ర బలగాల కు అవసరమైన వసతులు కల్పించుట పై సమీక్షించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు ఎస్పీ కె. గుణ శేఖర్, ఐటీబీపీ కమాండెంట్ ఎస్. పి. జోషీ , డిప్యూటీ కమాండెంట్ బి. ఎస్. రెడ్డి, డి ఎస్పీ సత్యనారాయణ, సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, అసిస్టెంట్ కమాండెంట్ వినోద్ కుమార్ లు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ శుక్రవారం మజీద్ కమిటీ హాల్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలన్నారు పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండి సమ్మద్ బాషా జహీర్ ఇమ్రాన్ సత్తార్ రజాక్ మసూమ్ మైనద్దిన్ ఇషాద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాది కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని శనివారం కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తెలిపారు. నారాయణపేట మండల జలాల్ పూర్, ఏక్లాస్పూర్ గ్రామ శివారు ఊర చెరువులో ఒండ్రుమట్టి తీస్తున్న కూలీలతో మాట్లాడారు. ఉపాధిహామీ చట్టంలో పనిచేసిన కులీలకు పదిహేను రోజుల్లో డబ్బులు ఇవ్వాలని ఉన్న ఎక్కడ అమలు కావడం లేదన్నారు. కులీలకు డబ్బులు నెలలు గడుస్తున్న రావడం లేదన్నారు. పనిప్రదేశాల్లో నీడలేక కులీలు వడదెబ్బకు గురౌతున్నారు ప్రభుత్వం వెంటనే టెంట్లు ఇవ్వాలి. జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని పని ప్రదేశాల్లో మంచినీటిని గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ లు ద్వార అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత సంవత్సరం చేసిన పనుల పెండింగ్ బిల్లులు మరియు ఈ సంవత్సరం ఫిబ్రవరి నుండి ఆరువారాలుగా ఉన్నటువంటి పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సమస్యలు పరిష్కకరించాలని శనివారం రోజు మున్సిపల్ పార్క్ దగ్గర జరుగు ఉపాధి కులీల ధర్నా లో కులీలందరు పాల్గొనాలని అన్నారు. కార్తక్రమంలో %వాఖీ×% జిల్లా కార్యదర్శి నరహరి , కూలీలు ,హన్మంతు, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు రంజాన్ తోఫా




**మనపాడు మేజర్‌న్యూస్:** మానవపాడు మండల కేంద్రం జామియా మసీదులో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఖేర్ మైనారిటీస్ సభ్యులు మాట్లాడుతూ ఆల్ ఖైర్ మైనారిటీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం నాడు బీద ప్రజలకు పండుగ చేసుకోలేని గరీబులకు పండుగ సరుకులను పూర్తిస్థాయిలో వారికి అందించడం జరిగిందని అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బీద వాళ్ల హృదయాలలో ఆనందం చూడాలని వారు ఘనంగా పండుగ చేసుకోవాలని అల్లాతో దువా చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అన్వర్, వైస్ ప్రెసిడెంట్ హర్షద్, ఇబ్రహీం, రహమతుల్లా, ఇసుఫ్, మా భాష, నాసిర్ అల్తాఫ్, కాజా, మైబూబ్, ఫిరోజ్, అన్వర్, అన్వర్, అబ్దుల్ ఖయ్యూం, ఆన్సర్ మహబూబ్ సలహాదారులు ముతవల్లి మహబూబ్ ,ఎండి శాలం ,ఎండి చోటే, అబ్దుల్ హమీద్, డాక్టర్ హుస్సేన్, ఎండి హుస్సేన్, మొల్ల షాకీర్, పాల్గొన్నారు.

## సివి రామన్ అవార్డు అందుకున్న శ్రీ సాయి స్కూల్ విద్యార్థిని




**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** సుచిరిండియా ఫౌండేషన్ హైద్రాబాద్ వారు నిర్వహించిన ప్రతిభ పరీక్షలో 10 వ తరగతి విభాగంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో ప్రథమ స్థానం కైవసం చేసుకొని సర్ సి వి రామన్ అవార్డు ను శ్రీ సాయి స్కూల్ విద్యార్థిని గాయత్రి ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ చేతుల మీదుగా శ్రీ సత్య సాయి నిగమగమం హైద్రాబాద్ లో అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న విద్యార్థినిని పాఠశాల నిర్వాహకులు శేషమ్మ, మురళీధర్, కవిత, గోపాల్ రెడ్డి, సురేందర్ నాథ్, కరస్పాండెంట్ సాయిలీల, ప్రిన్సిపాల్ బాలప్ప, ఉపాధ్యాయులు అమీనా, హెచ్.నర్సింహా, సురేందర్ గౌడ్, రాధకిషన్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు అభినందించారు.

## ఈనెల 9న ఉగాది కవి సమ్మేళనం

**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** క్రోధి నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని ఈ నెల 9 న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సింగిల్ విండో హాల్ లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లునెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక అంశంగా కవులు కవయిత్రులు ఈ సమావేశానికి హాజరై తమ కవిత్వాన్ని విపించాలని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వనపట్ల సుబ్బయ్య వహీద్ ఖాన్ లు తెలిపారు.

## వేసవిలో తాగునీటి కొరత లేకుండా చర్యలు : జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్





**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా శుక్రవారం ఎర్రవల్లి మండలం పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులందరూ గ్రామాలలో తిరిగి త్రాగునీటి సమస్యలు ఉంటే గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. తిమ్మాపురం గ్రామా పంచాయితి ఎల్లో జోన్ లో ఉందని, గ్రామీణ నీటి సరఫరా వంద శాతం జరగాలన్నారు. చేతి పంపు మరమత్తులను ఈ నెల 7వ తేది వరకు పూర్తి చేయాలని, సింగిల్ ఫేస్ మోటార్స్ వంద శాతం పని చేయాలన్నారు. అత్యవసర సమయంలో వ్యవసాయ బోర్‌లను లీజుకు తీసుకొని మంచినీటి సరఫరా చేయాలని, క్లోరినేషన్ విధిగా చేయాలని సూచించారు. అందుకు అవసరమైన గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, నిధుల కొరత ఉంటే ప్రత్యేక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. గ్రామా పంచాయితిలో మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలన్నారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయితి కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన రిజిస్టర్లను, క్లోరోస్కోప్ ద్వారా నీటి స్వచ్ఛతను పరిశీలించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో అజార్ మోహినుద్దీన్, పాల్గొన్నారు.

## రేపటి కాంగ్రెస్ జన జాతర సభను విజయవంతం చేయండి

### - డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రేపు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర సభను విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన అచ్చంపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశి కృష్ణ మాట్లాడుతూ ఈనెల 6న జరిగే జన జాతర మహాసభలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను ప్రజలకు అందించనున్నారని, ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ హాజరు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాము యాదవ్ మరియు తిరుపతిరెడ్డి, అచ్చంపేట నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత అడ్వకేట్ రాజేందర్ ,వివిధ మండల పార్టీ అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్లు సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

### - పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతో ముఖ్యం. జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్లో స్పెషల్ పార్టీ పోలీసులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఎ టీం, బి టీమ్ రెండు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. 12 ఓవర్ల మ్యాచ్ లో ఎ టీమ్ 96 పరుగులు చేయగా, బి టీమ్ 11 ఓవర్లలో ఛేదించి విజయం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మొదటగా టాస్ వేసి రెండు టీం సభ్యులను పరిచయం చేసుకొని అందరు బాగా ఆడాలని సూచించారు. అనంతరం ఎస్పీ మొదటబ్యాటింగ్ చేసి పోలీసులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా ఉండుటకు ఆటలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక ఆట పై మక్కువ చూపాలన్నారు. పోలీసులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ విరామకాల సమయాల్లో క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెట్టింపు ఉత్సాహంతో బాగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని పోలీసులకు సూచించారు. ఎన్నికల తర్వాత సర్కిల్ పోలీస్ స్టేషన్ల వారిగా స్పోర్ట్స్ మీట్ కండక్ట్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు నాగేంద్రుడు, రియాజ్ హూల్ హక్, %ఐజ=దీ ఋూ% మహేష్, ఎస్బిసిఐ రామ్ లాల్, ఆర్ఐ నరసింహ, ఎస్సై లు భాగ్య లక్ష్మి రెడ్డి, శివ శంకర్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన అప్పంపల్లి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ జి. పిలోగు వార్డు మెంబర్ ఎర్రన్న. ఎల్ ఎం రాజు. సి మోష ఎల్ ఎం .సుదర్శన్ ఎం కె విజయ్ ఎండి బాబు మేస్త్రి రాజు పేతురు జైపాల్ యోసేపు తో పాటు 20 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి స్వర్ణ సుధాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో పెద్ద ఎత్తున ఘన విజయము సాధిస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు గారెంటీలను నెరవేర్చిందన్నారు ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రజలకు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను నెరవేరుస్తామని వారు తెలిపారు వీటితోపాటు రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని వారు తెలిపారు. పదేళ్ల పాటు పరిపాలించిన బిజెపి పార్టీ దేశాన్ని అధోగతి పాలు చేసిందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నరు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసిందన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు జి. జి. పౌలు మాజీ ఎంపిటిసి ప్రదీప్ కుమార్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జి ప్రతాప్ నాయకులు శేఖర్ జయరాజ్ గూడూరు శేఖర్. భరత్ రెడ్డి సొలోమోన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యన్మంగండ్ల యువకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన యువకులు కోస్గి సురేష్, రమేష్, రాజు, విష్ణు, రవి, నర్సిములు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పివారిని సాదరంగా ఆహ్వానించారు. మండలకాంగ్రెస్ నాయకులు పోమాల లింగం నర్సింహులు హమీద్ మహేక్ కొల్లి నర్సింహులు చిర్ప సత్యంబంక వెంకటయ్య శ్రీనివాస్‌రాములుదేవనిఆనంద్ నీలకంఠం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నూతన గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** ఈరోజు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్వగ్రామం పెద్దమందడి మండలం మంగంపల్లిలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల %ంఎ% సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న,మండల %ంఎ% సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, జానంపేట గ్రామం కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, తాటిపాముల గ్రామ కాంగ్రెస్ నాయకులు లివెంకటయ్య నాయుడు, మాజీ సర్పంచ్ బజారయ్య, నాగసానిపల్లె యువ నాయకులు లిపరశురామ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గోపూజ వాసవి మాత పారాయణం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవీ దేవాలయంలో శుక్రవారం లోక కళ్యాణార్థం ప్రపంచ శాంతి కోసం ప్రవచనకర్త జూలూరి స్వరూప రాణి నేతృత్వంలో గోపూజ వాసవి మాత పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు, గోవులకు పూజ చేశారు, ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ గోవులకు పూజ చేయడం ఎంతో మేలు చేస్తుందన్నారు, వాసవి పారాయణం నిర్వహించారు, రాష్ట్రంలోని 102 వాసవి మాత దేవాలయాలలో వాసవి మాత పారాయణం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు, కల్వకుర్తిలో 93వ ఆలయమని స్వరూప రాణి చెప్పారు, పారాయణం అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించి వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జూలూరు ప్రకాష్ , నరసింహులు గుప్తా, సంపత్ కుమార్ మహిళలు భక్తులు తదితరులు ఉన్నారు.

## ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలి

### -వ్యాకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200 రోజుల పని దినాలు కల్పించాలని అలాగే పెండింగ్ ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కారువంగ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని జరుగుతున్న చోట కనీస వసతులు మెడికల్ కిట్టు, టెంటు వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని ఉపాధి చట్టం నిర్దేశించిన కనీస వసతులను కూడా అధికారులు కల్పించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధిహామీ పథకం పనిచేస్తున్న ప్రతికూలికి సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పిస్తూ రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు తక్షణమే చెలించకుంటే కూలీలతో కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల కాసన్న, ఉపాధ్యక్షులు జుట్టుక శేఖర్, అలివేల,సహాయ కార్యదర్శి మొగులాలు, లక్ష్మయ్య, జ్యోతి ,పరశురాములు, లక్ష్మయ్య, పర్వతాలు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## 7న ఆదర్శపాఠశాల ప్రవేశ పరీక్ష

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఆదర్శ పాఠశాల 6వ తరగతి,7 నుండి 10వ తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 7న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్ష యొక్క హాల్ టికెట్స్ telanganams.cgg.gov.in వెబ్‌సైట్ నుండి హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవీందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

# హామీలు తీర్చకుంటే కాంగ్రెస్‌ను నిలదీస్తాం

### - రైతు సత్యాగ్రహ దీక్షలో మాజీ మంత్రి డికె అరుణ





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను నెరవేర్చకుంటే ప్రభుత్వాన్ని నిలదీస్తాము అని మాజీ మంత్రి బిజెపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణ హెచ్చరించారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపం వద్ద శుక్రవారం నిర్వహించిన రైతు సత్యాగ్రహ దీక్షలో ఆమె పాల్గొని ప్రసంగిచారు. ఇచ్చిన హామీ నిలుపుకోలేకపోతే కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా హామీలపై సియం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేసింది. రైతులకు భరోసా కల్పించేందుకు బిజెపి రైతు సత్యాగ్రహ దీక్షలు చేపట్టింది అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఇప్పటి వరకు రైతు బంధు ఏది?, ఋణమాఫీ ఏది, నష్ట పరిహారం ఏది? అంటు ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలువాలన్న తపన తప్ప కాంగ్రెస్‌కు రైతుల గురించి ఆలోచించే టైంలేదు అంది. పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అని విమర్శించింది. రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలి కోరారు. సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగుచేసేలా ప్రోత్సహిస్తున్నది మోడీ ప్రభుత్వమే అన్నారు. రైతులు భూసారా పరీక్షలు చేసి ఏ భూమిలో ఏ పంటలు వేసుకోవాలో మోడీ ప్రభుత్వమే రైతులకు చెప్పింది. గ్రామీణ ప్రాంత రైతుల కోసం ఎరువులు చల్లేందుకు డ్రోన్స్ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షలు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బిజెపికి, బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌ను ఎదుర్కొనే శక్తి లేదు

### - ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చని బీఆర్ఎస్, బిజెపి - కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### - జన జాతర మహాసభను విజయవంతం చేయండి - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిజెపికి, బీఆర్ఎస్ కు కాంగ్రెస్ ను ఎదుర్కొనే శక్తి లేదని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ నాయకుడు సంజీవ్ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఇందిరా శోభన్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు తుక్కుగూడలో సాయంత్రం ఐదు గంటలకు జరగనున్న జన జాతర మహాసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సభకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైతరన్నారు, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా 6 గ్యారెంటీలకు హామీ ఇచ్చారో, పార్లమెంటు ఎన్నికలకు కూడా ఐదు గ్యారంటీల హామీ ఇవ్వడం జరుగుతుందన్నారు, జన జాతర మహాసభకు కల్వకుర్తి నియోజవర్గం నుండి 20వేల మంది తరలి వెళ్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు, దేశంలో పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హెూదా కూడా కల్పించలేదని మండిపడ్డారు, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకునేందుకు మరోసారి ప్రజల ముందుకు వస్తున్నారని తగిన గుణపాఠం చెప్పాలన్నారు, దేశమంతా బిజెపికి వ్యతిరేకత పెరిగిందన్నారు, 28 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం గత ప్రభుత్వ అసమర్థత అని దుయ్యబట్టారు, హడావుడిగా గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఒక పంపు ప్రారంభించి, కాలువలు తొవ్వక ఆ నీళ్లు ఎక్కడ పోతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేయడం వల్లనే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని గుర్తు చేశారు, గత ప్రభుత్వంలో చేసిన స్కాములు, అప్పులు ప్రజలకు తెలుసని పేర్కొన్నారు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కిందన్నారు, ఎన్నికల కోడ్ ఉన్నందున కొన్ని గ్యారెంటీలు అమలు కాలేకపోయాయని, ఎలక్షన్ తర్వాత పూర్తిస్థాయిలో గ్యారంటీలు అమలు అవుతాయన్నారు, కొందరు టిఆర్ఎస్ నాయకులు రైతుబంధు పడడం లేదని అనవసర ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు, ఇప్పటివరకు ఐదు ఎకరాల వరకు రైతుబంధు పడ్డాయని తెలిపారు, గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్లనే జాప్యం జరుగుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి అమలు చేస్తామన్నారు, ధనిక రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి చిప్ప చేతికిచ్చిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పై నిప్పులు చేరి గారు, ఓటు అడిగే నైతిక హక్కు బిజెపికి టిఆర్ఎస్ కు లేదని మండిపడ్డారు, కల్వకుర్తి ప్రాంతంలో గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు, వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపనకే పరిమితమైందన్నారు, విద్యా వ్యవస్థ, వైద్యం మెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, వచ్చిన మూడు నెలల్లోనే 33 కోట్లతో ఈ ప్రాంతంలో సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు, 178 కోట్లతో డి 82 కాల్వ పనులు ప్రారంభించి ఇప్పటివరకు అసంపూర్తిగా ఉండడం దారుణమన్నారు, ఒక రైతుకు ఐదు లక్షల 22 వేల రూపాయలు చెల్లించక అర కిలోమీటర్ కాలువ ఆగిపోవడం దారుణమన్నారు, కాలువ పూర్తి అయితే 34 వేల ఎకరాలకు సాగునీరు అందేదని గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రి బట్టి విక్రమార్క తో మాట్లాడి రైతుకు వెంటనే డబ్బులు అకౌంట్లో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు, గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు చేసి భ్రష్టు పట్టించిందని దుయ్యబట్టారు, ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, బాలు నాయక్, రామ స్వామి, జమ్మూల శ్రీకాంత్, సంతు యాదవ్,శివ తదితరులు ఉన్నారు.

# వేసవిలో వడదెబ్బ తగలకుండ జాగ్రత్తలు అవసరం

### - ఏఎన్ఎం నిరంజనమ్మ

### - కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి ప్రస్తుతం ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉందని ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదంపొంచి ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్త నిరంజనమ్మ,ఉపాధి కూలీలకు ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ సమయం ఎండలో ఉండరాదని విధిలేని పరిస్థితిలో ఎండలో ఉండవలసివస్తే తల పైన రక్షణకై బట్ట లేదా టోపీ ధరించాలని తెలిపారు. వ్యవసాయదారులు ఉదయం 10 గంటల వరకు మాత్రమే వ్యవసాయ పనులు చేసుకుని మరల సాయంత్రం 4 గంటల తర్వాత వ్యవసాయ పనులకు వెళ్లాలని వడదెబ్బకు గురికాకుండా నిమ్మరసం లేదా కొబ్బరినీళ్లు మజ్జిగ వంటి ద్రావణాన్ని తీసుకోవాలని సూచించారు వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి సరైన గాలి వెలుతురు తగిలే విధంగా చర్యలు తీసుకొని తదుపరి దగ్గరలోని ఆసుపత్రికి 108 వాహనంలో తరలించాలని అన్నారు వడదెబ్బకు గురైన వ్యక్తి లక్షణాలు ఒకేసారి తీవ్రమైన జ్వరం తలనొప్పి తల తిప్పుట వికారం వాంతులు కావడం విపరీతమైన చెమటలు పట్టడం చర్మం పొడిగా మారడం కడుపులో తిప్పినట్లుగా ఉండడం రెండు మూడు సార్లు విరోచనాలకు వెళ్లడం నాడీ వ్యవస్థ బలహీన పడడం రక్తపోటు తగ్గడం దాహం వల్ల నాలుక పిడిచకట్టుకున్నట్లు అవడం శరీరానికి వలసిన నీరు తగినంత లభించక హృదయం మూత్ర పిండాలు మొదలగు సున్నితమైన అవయవాలు తమ తమ పనులు నిర్వర్తించక పోవుట వలన మనిషి చనిపోవడం జరుగుతుందని అన్నారు తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

సూర్య
www.suryaa.com

శనివారం
6 ఏప్రిల్ 2024

## రైతులు రైతు దీక్షను విజయవంతం చేయాలి

### - బీఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల రైతులు నేడుజడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని నవాబుపేట్ మండలం నుండీ అన్ని గ్రామాల రైతు కోఆర్డినేటర్స్ బీఆరెస్ నాయకులు రైతులు పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు. ఉప సర్పంచులు గ్రామ కమిటీ సభ్యులు కార్యకర్తలు,యువత ప్రతి గ్రామం నుండి తరలి వచ్చి ఈ దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు పిలుపునిచ్చారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** తుక్కుగూడ జనజాతర బహిరంగ సభకను లక్షలాదిగా కదలిరండి జన జాతర సభను విజయవంతం చేయండి అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల ప్రచార సందర్భంగా నేడు సాయంత్రం 4 గంటలకు తుక్కుగూడలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు మండలంలోని ప్రతిగ్రామం నుంచిభారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైన

### వ్యాయామ ఉపాధ్యాయుడు మావిళ్ళ శేఖర్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి కోలాట కళరంగంలో విశేష కృషి చేసిన మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు మావిళ్ళ శేఖర్ మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు శుక్రవారం తెలిపారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక మరియు శ్రీ విరాట్ విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సరాది ఉగాది సందర్భంగా తెలుగు వెలుగు ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు-2024 పురస్కరించుకొని తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి మండల పరిధిలోని తాళ్ళపల్లి గ్రామానికి చెందిన మావిళ్ళ శేఖర్ ని ఎంపిక చేసినట్లు తెలిపారు. 14 ఏప్రిల్ 2024 ఉదయం 10 గంటలకు త్యాగరాయగాన సభ. కళా వెంకట దీక్షితులు కళా వేదికలో జరిగే తెలుగు వెలుగు ఉగాది మహానంది మరియు మయూరి జాతీయ పురస్కారాల ప్రదానోత్స వం కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేయ డంజరుగుతుందని తెలిపారు. మహానంది పురస్కారానికి ఎంపిక కావడంపై మా విల్లా శేఖర్ కు మండల ప్రజలు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య సేవలు

### అద్భుతం : డిఈఓ రవీందర్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎన్నికై జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ వెన్నచేడ్ పాఠశాలకు చాలా సేవలు అందించి పదవి విరమణ పొందిన శంకరయ్యను శుక్రవారం డి ఈఓ రవీందర్ శాలువా పూలమాలతో తన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. డీఈఓ మాట్లాడుతూ, శంకరయ్య సేవలు జిల్లా విద్యాశాఖకు చాలా ఉపయోగపడ్డాయని వారు తమ పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో చాలా కృషి చేశారని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువ ఉపాధ్యాయులందరూ కూడా తమ విధులను మనస్ఫూర్తిగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుంకుడు శ్రీనివాస్, పరీక్షల విభాగం బాధ్యులు కమలాకర్ , ప్రధానోపాధ్యాయులు వివిధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జుల్లకల్ గ్రామ శివారులో ఉత్తర్ ఫుడ్స్ సమీపంలో రాఘవరెడ్డి పొలంలో మగశవం లభ్యం అతని వయసు సుమారు 38 సంవత్సరాలు తెలుపు పింకు రంగు పంచ నీలం రంగు డ్రాయర్ కుడి చేతికి నల్ల దారం కలిగి ఉన్నాయి. మతిస్థిమితం లేని వ్యక్తిగా కనిపిస్తున్నాడని. అతన్ని ఎవరైనా గుర్తిస్తే శాంతినగర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్య రత్న, భారతదేశ మాజీ ఉప ప్రధాని శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం తన నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో పయనిద్దాం : చల్లా వంశీచంద్ రెడ్డి**

చిన్నచింతకుంట మేజర్‌న్యూస్: స్వాతంత్ర్యయోధుడు,సామాజిక,సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేసిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రజలందరూ ఏకమై పయనించాలని మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి,సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు,శుక్రవారం చిన్న చింతకుంట మండల పరిధిలోని దమగ్నపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూధన్ రెడ్డితో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దమగ్నపూర్ లో మదన పూర్ మండల ఎంపిపి పద్మావతమ్మ,మదనాపూర్ మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వడ్డే రాములు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ నారాయణ, నెల్విడ్, గోపాన్ పేట ఎంపిటిసి సభ్యులు కుర్వమన్న, కిసాన్‌నాయక్‌లతో మదనపురం,కొత్తకోట చిన్న చింతకుంట మండలాలలోని పెద్దవడ్డేమాన్ దమగ్నాపూర్ అల్లిపూర్. కురుమూర్తి. అమ్మాపూర్. గ్రామాలకు చెందిన బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి,ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కండువాలు కప్పుకుని భారీ సంఖ్యలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జగ్జీవన్ రామ్ ఆశయ సాధనలో కృషి చేద్దాం : ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ**

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కొనియాడారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా దళిత సంఘాల నాయకులు మస్తాన్ ,మోపతయ్య, అంతటి మల్లేష్, పాత్కుల శ్రీశైలం, చత్రు నాయక్, రాజగోపాల్ ,భరత్ కుమార్, బుచ్చి రాములు, సాంబయ్య మరియు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాసిం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**తెలకపల్లిమేజర్ న్యూస్ :** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన ఆశయాలను కొనసాగిద్దామని మండల యువ నాయకులు రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువనాయకులు ఆర్ శివశంకర్, రాకేష్ ,శ్రీకాంత్ ,శివ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమర యోధుడు దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దాం .ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మహమ్మదాబాద్ మండల కేంద్రము లోని బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అదేవిధంగా టిపిసిసి సెక్రెటరీ ఈ రాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్య. మాజీ ఎంపిటిసిలు. అక్బర్. వేణు గౌడ్. మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి. పంచాయతీ కార్యదర్శి రాఘువేందర్ రెడ్డి. ఈ పవన్ కుమార్. నేషనల్ అంబేద్కర్ అవార్డు గ్రహీత అనంతయ్య. జనార్ధన్. గోపాల్. నాగయ్య. కృష్ణయ్య. వెంకటయ్య. పత్తి గోపాల్. దస్తయ. హనుమయ్య. తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్‌న్యూస్ :** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ సంగం కన్వీనర్ బాలయ్య ,దేవయ్య, వెంకటయ్య, నాయకులు దేవరాజ్ , దానయ్య , భీమ్ రాజు, భాస్కర్ గౌడ్, సైదులు, రాములు, మల్లేష్, రమేష్, సురేష్, భరత్ తదితరులు ఉన్నారు.

**జగ్జీవన్ రామ్ ఆశయాలను సాగిద్దాం – తహసిల్దార్ సి. కృష్ణయ్య**

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమర యోధుడు దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొన సాగిద్దామని తహాసిల్దార్ సి.కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రము లోని తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అదేవిధంగా బస్టాండ్ కూడలిలో ఆయన చిత్రపటనికి మండల కోఆప్షన్ సభ్యులు మహమూద్. ఉంద్యాల ఎంపిటిసి లక్ష్మన్న ప్రతాప్ పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా తహాసిల్దార్ కృష్ణయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాసిల్దార్ శేఖర్ మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు సి ప్రేమ్ కుమార్ సంతోష్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్లు దేశన్న. రాములు, కుమారస్వామి, మాసన్న పాష కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర మెజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని శుక్రవారం


















నాడు.స్వతంత్ర సమరయోధులు మొట్టమొదట దేశ ఉప ప్రధాని అయినటువంటి డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక హరిజనవాడ అంబేద్కర్ నగర్లో ఎస్సీ కమిటీ హాల్ దగ్గర వారి చిత్రపటానికి అంబేద్కర్ సంఘం పెద్దల యువకుల ఆధ్వర్యంలో. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి అంజనేయులు మాట్లాడుతూ. స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పాల్గొని కృషి చేయాలని వారి అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో %జూ% సిత్యనాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి అంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.రాజు, ఉపాధ్యక్షుడు కోట ప్రదీప్, చంద్ర శేఖర్,జగన్ , వెంకట్, మెకానిక్ అంజి, ఉస్కీల రాజు, బాలు, యాదగిరి, సత్తి, రఘు, విజయ్, అరవింద్, భిక్షపతి,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** ఇటికాల ఎర్రవల్లి మండలల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ ప్రతీపు లీగల్ సెల్ అధ్యక్షుడు లాయర్ యాకోబు లక్ష్మన్న జాను సవరన్న రాజు రమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

***జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన. జెడ్పి చైర్ పర్సన్***

**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్నికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహాన్నికి పార్టీ నాయకులు, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులతో కలిసి సరితమ్మ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, మధుసూదన్ బాబు,సిపిఐ పార్టీ నాయకుడు ఆంజనేయులు,నాగేంద్ర యాదవ్, డిటిడిసి నరసింహులు,ఇసాక్,నరహరి గౌడ్, భాస్కర్ యాదవ్, తుమ్మల నర్సింహులు యాదవ్, శ్రీమన్నారాయణ, నాగరాజు, జమ్మిచేడు సురేష్, టి.శ్రీనివాసులు, కొట్టేష్, రంజిత్, జనార్ధన్, రాంచందర్,జమ్మిచేడు ఆనంద్, మాల మహానాడు శ్రీనివాసులు,సీనియర్ సిటిజన్ ఫోరం మోహన్ రావు, అచ్చన్న గౌడ్,అన్వర్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్, టీఎన్ఆర్ జగదీష్,కొత్త గణేష్, కరాటే సత్యం,దడవాయి నర్సింహులు, కృష్ణయ్య గౌడ్, షాష,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, ధరూర్ బొయ శ్రీను, గుడ్డెందొడ్డి ఎల్లప్ప, సమి, గడ్డం శ్రీను, బంగీ నవీన్, భాస్కర్, వెంకట ఆచారి, దిన్నె నర్సింహులు, రాజశేఖర్ ప్రజా, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

**గద్వాల మేజర్ న్యూస్:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతిని పురస్కరించుకొని స్థానికంగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి టీ ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు గద్వాల డిపోకు సంబంధించిన వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులందరూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ డిపో ఉద్యోగులు ఇమ్మానియేల్, వెంకట్రాములు, కృష్ణ, కిరణ్, జాన్సన్, పుల్లూరు రాములు, రఘురాం, లక్ష్మయ్య, ప్రజాసంఘాల నాయకులు ఆర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

***నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ అధ్యక్షుడు నాగురావు నామాజి***

**గద్వాల మేజర్‌న్యూస్:** జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా దేశానికి సేవలందించారు. జగ్జివన్ రామ్ వారి సేవలు నిరంతరం మనం గుర్తు చేసుకోవాలి బలహీన వర్గాలకు ఎలలేని సేవలు అందించిన మహనీయులు అని జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి మాట్లాడడం జరిగింది.

**వడ్డేపల్లి :** మున్సిపాలిటీలోని శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధానిగా నిలిచిన గొప్ప నాయకుడు. బహుజన బతుకుల్లో వెలుగులు నింపిన మహానుభావుడు .ప్రముఖ స్వతంత్ర సమరయోధులు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ గౌడ్. పచ్చర్ల కుమార్. కొంకల రేపల్లె కృష్ణ .మాన్ దొడ్డి కిషోర్. వెంకట్ నాయుడు .ముల్లదిన్నె ఫకీరన్న .అల్లంపూర్ శాలన్న. జులకల్ విజయ్ భాస్కర్.. కాంట్రాక్టర్ ప్రేమ్ రాజు. 26వ అంజి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

***డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తారు***

***– కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి నర్సింహులు***

నవాబ్‌పేట మేజర్‌న్యూస్: డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి నర్సింహులు అన్నారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శాంతయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హమీద్ మహేక్ ముంత నర్సింహులు బంక వెంకటయ్య తాణెం రాజు దేవని ఆనంద్ నీలకంఠం కోస్గి రాజు నర్సింహులు ఎరుకలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




























***బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి***

***– జిల్లా పరిషత్, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి***

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశస్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం అనగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని జిల్లా పరిషత్, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి కోరారు. జిల్లా ప్రజా పరిషత్ వనపర్తి భవన ఆవరణంలో డా, బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలనుసిబ్బందితో కలిసి డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్ రెడ్డి, జిల్లాపరిషత్ కార్యాలయ పర్యవేక్షకుడు, జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గట్టుమీది భానుప్రసాద్ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. సీనియర్ అసిస్టెంట్ రాఘవసాగర్, సిబ్బంది సునీత, సమీర్, తేజ, మాసయ్య పాల్గొన్నారు.

***అణగారిన వర్గాల యుద్ధ నౌక జగ్జీవన్‌రామ్***

***– ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య***

**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల యుద్ధ నౌక బాబు జగ్జీవన్‌రామ్ అన్ని తరాలకు ఆదర్శనేత అని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. పెద్దమందడి మండలంలోని మోజర్ల లోని ఉద్యాన కళాశాలలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల ఇంచార్జ్ ఆఫీసర్ బొంత రాజశేఖర్, ఓఎస్ఏ డాక్టర్ షహనాజ్, డాక్టర్ విద్య , ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు సామాజిక విప్లవ యోధుడు ప్రముఖ నేత కీర్తిశేషులు బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి దిలీపాచారి పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించినారు, ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాంచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కార్యదర్శిసోమి సెట్టి శ్రీధర్, మండల అధ్యక్షుల బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, వెంకటశెట్టి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి తో పాటు ప్రభాకర్,పాండు,లింగారెడ్డి, పాపిరెడ్డి, శ్రీనివాసులు, కృష్ణయ్య తదితర విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

***బహుజనుల అభ్యున్నతే బాబుజగ్జీవన్ రామ్ ధ్యేయం***
***– ఎమ్మెల్యే యెన్నం***

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** బహుజనుల అభ్యున్నతే ద్యేయంగా తన జీవితాన్ని అర్పించిన గొప్ప యోధుడు, స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , సిజె బెనహర్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్, డాక్టర్ స్యామిల్, డాక్టర్ జె.రాంమోహన్, లయన్ నటరాజ్, రాములు యాదవ్, ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , అమరేంధర్ రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు డాక్టర్. బాబు జగ్జివన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారిని కన్యా కుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. హరినాథ్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, డిడబ్లుఓ నర్సింహ, అదనపు డీఅర్.డి.ఓ అంజయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు సూర్య కాంత్ ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో గల ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో గురువారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రేమ్ టైలర్ నానమోని మన్యం తన వంతుగా చేస్తున్న సమాజ సేవలో భాగంగా ద్విచక్ర వాహనాలపై వెళుతున్నప్పుడు రోడ్డు ప్రమాదాలలో తలకు గాయమై మృతి చెందడం పట్ల వారి కుటుంబాలు అనాధలు మారుతున్నారు ,అలాంటి ప్రమాదాల నివారణకై తమ వంతు సాయంగా తమ టైలర్ షాపు యందు బట్టలు కుట్టించుకున్న ఇద్దరికీ హెల్మెట్ ప్రధానం చేసి వారిలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడం గొప్ప ఆలోచన అన్నారు. వాతావరణ కాలుష్య నివారణలో భాగంగా ప్లాస్టిక్ వాడరాదని కాటన్ సంచులను వాడాలంటూ తమ సొంత ఖర్చులతో కాటన్ సంచులను కుట్టించి వివిధ ప్రాంతాలలో మార్కెట్లలోకి వెళ్లి ఇంట్లోకి సరుకులు తెచ్చుకునే ప్రజలకు కాటన్ సంచులను ఉచితంగా పంపిణీ చేయడం చాలా మంచి విషయమని టైలర్ నానమోని మన్యాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, కదిరే రాములు, చింతకుంట కుర్మయ్య, పరుశురాం, టైలర్లు బ్రహ్మాజీ, జగదీష్, ఎం.డి నయీమ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పెరుగుతున్న విద్యుత్ కోతలు

**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** అసలే వేసవి కాలం బయటకు వెళ్ళుదాం అంటే తీవ్రమైన ఎండలు ఇంట్లో కరెంట్ కోతలు. రోజు రోజుకు విద్యుత్ కోతలు పెరుగుతున్నాయి. వేసవిలో విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. పల్లెల్లో పగలు, రాత్రి కరెంట్ నిరంతరంగా ఉండకపోవడతో ఫ్యాన్‌లు, బోరు మోటార్లు దెబ్బతిని మరమ్మత్తులు పెరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలో చుట్టూ, గ్రామాల్లో కరెంట్ పై ఆధారపడి జీవిస్తున్నవారు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ కోతల వల్ల తాగునీటి సమస్య ఏర్పడుతున్నది. రాత్రి వేళలో దోమలకు పిల్లలు, వృద్ధులు ఉక్క పోతకు తట్టు లేక పోతున్నారు. మున్ముందు ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి ఉత్సవాలు మహబూబ్ నగర్ పట్టణం లో తెలంగాణ చౌరస్తా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోశుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ



కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పాండు వివిధ శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో(కలెక్టరేట్) లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అధికారులు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో డి.అర్.డి. ఓ నర్సింహులు, కలెక్టరేట్ ఏ. ఓ. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో జామియా మసీదులో మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరా భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి ,కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మండల నాయకులు, మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలి

### -కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** తుక్కుగూడ జనజాతర బహిరంగ సభకను లక్షలాదిగా కదలిరండి జన జాతర సభను విజయవంతం చేయండి అని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి. పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల ప్రచార సందర్భంగా నేడు సాయంత్రం 4 గంటలకు తుక్కుగూడలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు మండలం లోని ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రైతులను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

### - బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగురావు నామాజీ





**గద్వాల మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు డీకే అరుణమ్మ సూచన మేరకు గద్వాల పట్టణం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం డీకే బంగ్లాలో నిర్వహించిన బిజెపి రైతు దీక్షలో రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ నాగూ రావు నామాజీ పాల్గొని రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రెండు లక్షల రుణమాఫీ,రైతు బంధు 15వేల రూపాయలు ,కౌలు రైతులకు 12000 , క్వింటాల్కు 500 రూపాయలు బోనసస్ ఇస్తానని చెప్పి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అసమర్థపాలన కారణంగా రాష్ట్రంలో కరువు పరిస్థితుల ఏర్పడినట్లు తెలిపారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ సక్రమంగా అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ, రైతు భరోసా,క్వింటాలు వరికి రూ.500 బోనస్ చెల్లించాలి. బోనస్ వంటి పలు అంశాల ఊసేలేదన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ.25 వేల పంట నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. కాంగ్రెస్ సర్కారు విధానాలు రైతులకు నష్టం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. రైతుల సమస్యలను పట్టించుకోకపోత రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బలిగేర శివా రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి ,కౌన్సిలర్ రజక జయశ్రీ,మహిళ మోర్చా స్వప్న, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, బిజెపి సీనియర్ నాయకులు చిత్తారి కిరణ్ , జి తిరుమలేష్ యాదవ్, దాసు ,భీమ్లా నాయక్, హానిమి రెడ్డి ,తిమ్మా రెడ్డి,మండల అధ్యక్షులు, వార్డు ఇంచార్జ్ లు తదితరులు ఉన్నారు.

# తుక్కుగుడ జన జాతర సభను విజయవంతం జయప్రదం చేద్దాం

### - విలేకరుల సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జ్ సరితమ్మ



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తుక్కుగుడ పార్లమెంటు ఎన్నికల ప్రణాళిక మేనిపెస్టో తెలంగాణ గడ్డపై సమరశంఖం పూరిస్తూ తుక్కుగుడ రాజీవ్‌గాంధీ ప్రాంగణం వేదికగా జన జాతరకు గద్వాల నియోజకవర్గంలోని పల్లె పల్లె నుంచి పెద్దఎత్తున వేలాదిగా తరలిరావాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికలను పునరావృతం వేసే విధంగా తుక్కుగుడ సభ ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వడమే లక్ష్యంగా సభలో ప్రజా పాలనకు నాంది పలుకుతూ కాబోయే తరాల బావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీని చేయడమే ఆశయంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తరలివచ్చి జన జాతర సభ విజయవంతం చేయాలని సరితమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవీర రెడ్డి,గడ్డం చెన్నకేశవ రెడ్డి, మధుసూదన్ బాబు,డిటిడిసి నర్సింహులు,కౌన్సిలర్లు నరహరి గౌడ్, టి.శ్రీనివాసులు,తుమ్మల నర్సింహులు, భాస్కర్ యాదవ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,జమ్మిచేడు సురేష్,మాల మహానాడు శ్రీనివాసులు, టి ఎన్ ఆర్ జగదీష్,కొత్త గణేష్, నంబర్ నర్సింహులు, రాంచందర్,గడ్డం శ్రీను, షాష,గుడ్డెందొడ్డి ఎల్లప్ప తదితరులు ఉన్నారు.

## ఎండ తీవ్రత పెరుగుతుంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### -మెడికల్ ఆఫీసర్ నరేష్ చంద్ర



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ఎండల తీవ్రత ఎక్కువగా పెరుగుతుంది అని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని వీలయితేనే బయటకు రావాలని చిన్నపిల్లల విషయంలో జాగ్రత్త వహించాలి అని మెడికల్ ఆఫీసర్ నరేష్ చంద్ర మీడియా ద్వారా పలు సూచనలు చేశారు. బయటకు వెళ్లిన సమయంలో ఓఆర్ఎస్ ద్రావణం వెంటనే తీసుకుపోవాలని చల్లని నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగండి అంటూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి అని అన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి చల్లని ప్రదేశంలో ఉంచి చల్లని నీరు మజ్జిగ కొబ్బరి నీళ్లు తాగాలి అని అన్నారు. వడదెబ్బ లక్షణాలు మరింత ఇబ్బందులు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి అని సూచించారు.

## నేడు వనపర్తికి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి రాక



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశానికి శనివారం జిల్లా కేంద్రానికి రానున్నట్లు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత జిల్లా కార్యవర్గ సమావేశానికి మొదటిసారిగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి వనపర్తి జిల్లా కేంద్రానికి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశానికి బూత్ కమిటీ, మండల, జిల్లా, రాష్ట్ర పార్టీ మోర్చాల బాధ్యులు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, బి. శ్రీశైలం, జ్యోతి రమణ, వారణాసి కల్పనా తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456